



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మార్చి 26,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## అవమానాలు భరించలేకే పార్టీని వీడుతున్నా: జీవన్‌రెడ్డి

జగిత్యాల, మార్చి 26: కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అవమానాలు భరించలేక పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి ప్రకటించారు. జగిత్యాలలో అనుచరులతో నిర్వహించిన సమావేశంలో ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించిన పార్టీని వీడటం బాధాకరమని, అయినప్పటికీ అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తున్నప్పటికీ రాష్ట్ర నాయకత్వం ఫిరాయింపుదారులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు తాను ఎమ్మెల్సీగా ఉన్నానని, పార్టీకి ఏకైక సభ్యుడిగా ఉన్న తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయమని ప్రశ్నించారు. అయినప్పటికీ

(మిగతా 2వ పేజీలో)

# హైదరాబాద్‌లో ఇంధనానికి కొరత లేదు

## 60 రోజులకు సరిపడా నిల్వలు సిద్ధం
## అపోహలకు లోనవద్దని పోలీసుల విజ్ఞప్తి



హైదరాబాద్, మార్చి 26: నగరంలో ఇంధన కొరత ఉందన్న ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారమని వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. సుమారు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. బంజారాహిల్స్‌లోని టీజీ ఐసీసీసీలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో హరిచందన, అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ ఎన్.శ్వేతలతో పాటు పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ, ఆయిల్ కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగుతున్నాయని, నగర వ్యాప్తంగా ఇంధన సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా సాగుతోందని చెప్పారు. అయితే ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని వాహనాలకు ఫుల్‌ట్యాంక్ చేయించుకోవడంతో డిమాండ్

(మిగతా 2వ పేజీలో)



## 'ఇందిరమ్మ' పేరుపై దుమారం..
## సభలో తీవ్ర వాగ్వాదం

హైదరాబాద్, మార్చి 26: తెలంగాణ శాసనసభలో 'ఇందిరమ్మ' పేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. భాజపా సభ్యుడు పైడి రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో దొరికే ఇప్పపువ్వుతో తయారు చేసే సారా ఆరోగ్యకరమని పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ, ఇతర పథకాల మాదిరిగా దీనికి 'ఇందిరమ్మ' పేరు పెట్టవద్దని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరును ఇలాంటి సందర్భంలో ప్రస్తావించడం మహిళలను అవమానించినట్లేనని పేర్కొంటూ క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు అనుచితమని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడేందుకు ప్రయత్నించగా స్పీకర్ అవకాశం ఇవ్వలేదు. దీంతో భాజపా సభ్యులు నిలబడి నిరసన వ్యక్తం చేయగా, కాంగ్రెస్ సభ్యులు కూడా ప్రతిస్పందించడంతో సభలో అరుపులు, కేకలు వినిపించాయి. దాదాపు గంటసేపు సభ స్తంభించింది. తరువాత ప్రొటెం స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి జోక్యం చేసుకుని, జీవించి లేని మాజీ ప్రధాని

(మిగతా 2వ పేజీలో)

## బడ్జెట్ సమావేశాలను మరో వారం పొడిగించాలి: హరీశ్‌రావు

- సంక్షేమ నిధుల వినియోగంపై ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- వివిధ కార్పొరేషన్లకు కేటాయింపులు
- ఖర్చుల్లో భారీ వ్యత్యాసం
- ఎస్సీ, ఎస్టీ భూముల పట్టాలపై సమాధానం కోరిన భారాస నేత
- రుణమాఫీ అమలుపై అసంతృప్తితో సభ నుంచి వాకౌట్



హైదరాబాద్, మార్చి 26: బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి కేటాయించిన నిధులను ప్రభుత్వం సమర్థంగా వినియోగించడం లేదని, రెండేళ్లలో కేటాయించిన మొత్తం నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేశారని టి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్ర శాసనసభలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అన్ని అంశాలపై సమగ్రంగా చర్చ జరగాలంటే బడ్జెట్ సమావేశాలను మరో వారం రోజులపాటు పొడిగించాలని కూడా డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని భారాస ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, వివిధ వర్గాల కోసం కేటాయించిన నిధుల వివరాలను ప్రస్తావించారు. రజక ఫెడరేషన్‌కు రూ.386 కోట్లు కేటాయించినప్పటికీ

(మిగతా 2వ పేజీలో)



## నెలాఖరుకు 1.12 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి
## ::: మంత్రి పొంగులేటి

- మార్చి 31 నాటికి 1.12 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి లక్ష్యం
- జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధం చేయనున్న ప్రభుత్వం
- మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- రెండో విడత ఇళ్ల కేటాయింపు త్వరలోనే ప్రారంభం
- నగరాల్లో కొత్త స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారం

హైదరాబాద్, మార్చి 26: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 31 నాటికి 1.12 లక్షల ఇళ్లు పూర్తవుతాయని, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయని ఆయన వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని వెల్లడించిన మంత్రి, ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రెండో విడత ఇళ్ల మంజూరు ఏప్రిల్ చివరి లేదా మే మొదటి వారంలో చేపడతామని పేర్కొన్నారు. ప్రజలకు సౌలభ్యం కోసం త్వరలో టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన 2.31 లక్షల రెండు పడక గదుల ఇళ్లలో 1.63 లక్షల ఇళ్లు దాదాపు పూర్తయ్యాయని, పూర్తైన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించామని చెప్పారు. మిగిలిన ఇళ్ల పనులను పూర్తి చేసి 99 రోజుల కార్యక్రమంలో వాటిని అందజేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. నగర శివార్లలో

(మిగతా 2వ పేజీలో)

## డిమాండ్ల యుద్ధం
# అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రం

- అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలకు కొత్త మలుపు
- 15 పాయింట్ల శాంతి ప్రణాళికను తిరస్కరించిన టెహ్రాన్
- అణు, క్షిపణి కార్యక్రమాలే ప్రధాన వివాదాంశం
- ఆంక్షల ఎత్తివేతపై ఇరాన్ కఠిన వైఖరి
- పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో కొనసాగుతున్న చర్చలు
- ఇజ్రాయెల్‌ఇరాన్ దాడులతో ఉద్రిక్త పరిస్థితులు
- గల్ఫ్ దేశాలపై డ్రోన్, క్షిపణి దాడుల భయం
- బాబ్ ఎల్-మండబ్ జలసంధిపై ఇరాన్ హెచ్చరికలు



దుబాయ్, మార్చి 26: పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందుకొచ్చి యుద్ధాన్ని నిలిపివేయడానికి 15 పాయింట్ల ప్రణాళికను ప్రతిపాదించినప్పటికీ, ఇరాన్ దాన్ని తిరస్కరించడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. ఈ ప్రణాళికలో అణ్వాయుధ తయారీ కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయడం, యురేనియం శుద్ధి ఆపడం, హర్మూజ్ జలసంధిని ఎల్లప్పుడూ తెరిచి ఉంచడం వంటి కీలక షరతులు ఉన్నాయి. అలాగే హెజ్‌బొల్లా, హమాస్ వంటి మిత్ర మిలిటెంట్ గ్రూపులకు మద్దతు నిలిపివేయాలని కూడా అమెరికా కోరింది. దీనికి ప్రతిగా ఇరాన్‌పై ఉన్న అన్ని అంతర్జాతీయ ఆంక్షలను ఎత్తివేయడానికి అమెరికా సిద్ధమని తెలిపింది. అయితే ఈ ప్రతిపాదనలను ఇరాన్ పూర్తిగా తిరస్కరించింది. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలను మూసివేయాలని, యుద్ధ నష్టాలకు పరిహారం చెల్లించాలని, తమపై ఉన్న ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని ఇరాన్

(మిగతా 2వ పేజీలో)

# కలసపాటు పేరుతో..

# మహేశ్వరంలో మాయ మచ్చింద్ర..?

**- బ్రోచర్ లో సకల వసతుల కల్పన.. లేఅవుట్ లో సమస్యల వలయం.!**

**-హద్దులు లేక కస్టమర్స్ అయోమయం.. చెట్టు కాసిన కాయ నీదా.!**

**నాదా.! కస్టమర్ లా కొట్లాట..!**

**-ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆఫీస్ చుట్టూ కస్టమర్ల చెక్కర్లు.....**

**ఇచ్చిన హామీలను గాలి వదిలి విహారయాత్రలు చేస్తున్న కలసపాటు..!**



విజన్ స్ఫూర్తి వార్త పత్రిక ప్రతినిధి మహేశ్వరం పట్టణ కేంద్రంలో అత్యంత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో కస్టమర్స్ కు వలవేసి కలసపాటు డెవలపర్స్ పేరుతో మార్కెటింగ్ సిబ్బందిని చేర వేసుకొని ఫామ్ లేఅవుట్ పేరుతో ప్రకృతి. పచ్చదనాన్ని అందిస్తామని, ప్రతి ప్లాటుకు స్టోన్స్ నాటిస్తామని, ప్రతి ప్లాటుకు ఎన్నో రకాల ఫ్రూట్స్ ప్లాంట్స్ అందిస్తామని, వాటిని నిర్వహణ బాధ్యత నాదేనని, ఎన్నో హామీలు బ్రోచర్ లో ప్రచురించి. గుంటల లెక్కన కస్టమర్లకు కోట్లు మూటగట్టుకుని గట్టెక్కిన కలసపాటి డెవలపర్స్ నిర్వాకం.! బ్రోచర్ లో ఇచ్చిన హామీలను అమలుపరచాలని కస్టమర్స్ కలస పాటు ఆఫీస్ చుట్టూ తిరుగుతుంటే... కస్టమర్స్, కంపెనీ డైరెక్టర్స్ సమస్యలను గాలికొదిలి. ఇటు కస్టమర్స్ ఇటు కంపెనీ డైరెక్టర్ ఫోన్లు లిఫ్ట్ చేయకుండా హామీలు అమలు చేయకుండా విహారయాత్రల పేరుతో కాలయాపన చేస్తున్న కలసపాటు డెవలపర్స్ నిర్వాకం.! వీరి నిర్వాకం వల్ల కస్టమర్స్ ఏకమై చట్టపరమైన చర్యలకు వెళ్తామని అంటున్న వైనం.! ప్లాట్లు అమ్మిన మార్కెటింగ్ ఏజెంట్స్ తల పట్టుకుని లబోదిబో అంటున్న వైనం.,



## అయోధ్య రామ రథానికి రేగుంటలో ఘన స్వాగతం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 25అయోధ్య నుండి వచ్చిన శ్రీ రామ రథానికి జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంటలో మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికి సీతారాముల విగ్రహాలకు అయోధ్య పూజారి, రేగుంట పూజారి గోపి కృష్ణ పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సీతా రాముల వారికి కత్తి నరేష్ లత దంపతులు ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో రామ నామ సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గణవేణి నందిని మల్లేష్ యాదవ్, హనుమాన్ దీక్షా స్వాములు, భక్తులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## క్రమశిక్షణతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు::

### ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందడుగు వేయాలి ఎమ్మార్వో ఉమాదేవి

నేరేడు గోమ్ము మార్చి 25 వార్త మిర్రర్ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని నేరేడు గొమ్ము ఎమ్మార్వో ఉమాదేవి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కే.శిరీష తో కలిసి స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కే శిరీష మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో స్కౌట్స్అండ్ గైడ్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ఏ కోటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంతో ముందుకు అడుగు వేయాలని చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కౌట్స్ మాస్టర్ శ్రీను నాయక్, గైడ్ టీచర్ రాజ్యలత, ఆంజనేయులు, మొదలగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 25

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ పురపాలక సంఘం రెండవ కౌన్సిల్ మొట్టమొదటి సమావేశం బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.పట్టణాభివృద్ధియే లక్ష్యంగా సాగిన ఈ సమావేశంలో ఎజెండాలోని పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ, సహకారాలతో చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.పార్టీలకు అతీతంగా ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తాం. ప్రతి కౌన్సిలర్ కు నాపూర్తి సహకారం ఉంటుంది. అదే విధంగా కౌన్సిలర్లందరూ పట్టణ అభివృద్ధి కోసం నాకు పూర్తిగా సహకరించాలని అన్నారు.చైర్ పర్సన్ స్వయంగా ఎజెండాలోని ప్రతి అంశాన్ని చదివి సభ్యులకు వినిపించారు. ప్రతి అంశంపై కౌన్సిలర్లతో చర్చించి, అవసరమైన చోట మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరారు. ఎజెండాలోని అంశాలపై లోతైన అవగాహన చేసుకున్న అనంతరం, కొన్ని అంశాలను సవరించాల్సిందిగా కమిషనర్ కు సూచించారు, మరికొన్ని ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధియే ప్రధాన ఎజెండా అని, అందరినీ సమానంగా చూస్తానని, అభివృద్ధిలో అన్ని వార్డులకు ప్రాధాన్య ఇస్తానని తెలిపారు. వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ ఇది మొట్టమొదటి సమావేశమే కానీ సమస్యలు కొత్తవి కావని, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ సాధారణ సమావేశం నందు కౌన్సిల్ సభ్యులందరూ (అన్ని వార్డుల కౌన్సిలర్లు) పాల్గొని పట్టణ అభివృద్ధికై మేమంతా ముందుంటామని తెలిపారు. వీరితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు (ఆర్ అండ్ బి నవీన్, మెడికల్బి కాటమరాజు, అగ్రికల్చర్బి ముత్యాల నాగరాజు,మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ దీప, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారికి ఆర్థిక సాయం




దేవరకొండ మార్చి 25 వార్త మిర్రర్:::డాక్టర్ నక్క అఖిలేశ్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ, నల్గొండ జిల్లా కు చెందిన దువ్వ ప్రవీన్ దంపతుల చిన్నారికి అపెండిక్స్ ఆపరేషన్ జరిగిన సందర్భంలో, ఆపరేషన్ సమయంలో పేగు తెగిపోవడంతో లోపల ఇన్ఫెక్షన్ ఏర్పడింది. వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మా ఫౌండేషన్ తరఫున 5 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కోశాధికారి నక్క అన్వేష్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.

# రాష్ట్ర వ్యాప్త ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను ఖండించండి

### ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగా వెంకటేష్




దేవరకొండ మార్చి 25 వార్త మిర్రర్:::దేవరకొండ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ......కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయమని అడుగుతే అక్రమ అరెస్టులా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్ఎఫ్ఐ నాయకులు అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగారాష్ట్ర బడ్జెట్లో విద్యకు 30% నిధులు కేటాయించాలని అన్నారు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని,అనేక విద్యాసంస్థల్లో భవనాలు, తరగతి గదులు, ల్యాబొరేటరీలు, లైబ్రరీలు, హాస్టళ్లు సరిపడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఉపాధ్యాయుల పోస్టులు భారీగా ఖాళీగా ఉండటంతో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని అన్నారు.ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఫీజురీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు 8,500 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని, ఇవి వెంటనే విడుదల చేయాలని,వాటిని బడ్జెట్లో చేర్చి తక్షణం బకాయిలు విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకుల మీద అక్రమ కేసులు బనాయించడం సరైన పద్ధతి కాదని అన్నారు.గత బడ్జెట్లో విద్యకు కేవలం 7.56 శాతం నిధులు మాత్రమే కేటాయించడం వల్ల యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల కొరత,సిబ్బంది కొరత,హాస్టల్ సమస్యలు పెరిగిపోయాయని ఎస్ఎఫ్ఐ తెలిపింది.ఈ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం విద్యార్థులపై అదనపు భారం మోపడం సరైనది కాదన్నారు అదేవిధంగా యూనివర్సిటీల్లో టీచింగ్ పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయని,వాటిని తక్షణమే భర్తీ చేయాలని కోరింది.రాబోయే రోజులో విద్య ప్రాముఖ్యతను గుర్తించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మోర రోహన్,నాగిళ్ల కార్తీక్, ఆంబోతు గణేష్ ,ముసుకు గణేష్ , ముదిగొండ రాఖిల్ ,ఉరే లక్ష్మీ ప్రశాంత్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటిన నిజాం నగర్ విద్యార్థులు:::::::

### -విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన గ్రామ సర్పంచ్

డిండి (గుండ్లపల్లి) మార్చి 25 వార్త మిర్రర్:నల్గొండ జిల్లా, డిండి(గుండ్లపల్లి)మండలం, నిజాం నగర్ గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాల(ఎంపిపిఎస్)విద్యార్థులు మంగళవారం వెలువడిన టిజి సెట్ -2026 గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలలో 10 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 9 మంది విద్యార్థులు వివిధ రకాల గురుకులలో సీట్లు సంపాదించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్, ఉపాధ్యాయుడు రవి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అతి చిన్న గ్రామ పంచాయతీలలో రెండవది అయినా మరియు మారుమూల ప్రాంతమైన పాఠశాల నుండి ఇంతమంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం గర్వకారణమని గ్రామ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పరీక్ష రాసినవిద్యార్థులలోవివిధ గురుకులంలో అర్హత సాధించిన విద్యార్థులు1. ఇ.మేఘన (డిండి)2.ఇ .ప్రియదర్శిని (డిండి)3.బి. ఇన్షిత(డిండి)4.బి.ప్రవళిక (డిండి 5.బి.హేమశ్రీ (మల్లేపల్లి)6.ఇ.అశ్వంత్ (కొమ్మేపల్లి )7. కె.చరణ్ (కొమ్మేపల్లి)8.ఎం.సాత్విక్ (అనుముల)9.ఎం.దినేష్ (రాజపేట) విద్యార్థుల లో 90% ఉత్తీర్ణులు కావడం సంతోషకరమైన విషయమని విద్యార్థుల తల్లి దండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 25

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధావన్ పల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినారు. అందులో గేద జాతి 9 పశువులకు 129 గోజాతి మొత్తం 138 పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు ప్రాథమిక పశువైద్య కేంద్రం రాయికల్ ఆధ్వర్యంలో వేసినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ మాలోతు ప్రసాద్, ఉప సర్పంచ్ బాణావత్ రవి, పశు వైద్య సిబ్బంది శ్రీ మహమ్మద్ ఆజం ఖాన్, ఎల్ ఎస్ ఏ శ్రీ గంగా చారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, ఆఫీస్ సబార్డినేట్ శ్రీ గంగారాం, స్థానిక పంచాయతీ సెక్రెటరీ, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎం సి భూమి పూజకు సీఎం రేవంత్ రెడ్డి

### సీఎం ను ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే

### చర్లపల్లి రాజీవ్ గృహకల్ప లో సమస్యలు

### నియోజకవర్గ అభివృద్ధికి నిధులు

రామంతపూర్ లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కాప్రా, వార్త మిర్రర్, మార్చి 25 : మేడ్చల్ – మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొ రేషన్ కార్యాలయం నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఆహ్వానించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు .తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కమిషనరేట్ భూమి పూజ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉప్పల్ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా నిధులు కేటాయించాలని అభ్యర్థించారు.ఉప్పల్ నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా, మౌలిక సదుపాయాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.రామంతపూర్ ప్రాంతం లో కొత్త పోలీస్ స్టేషన్ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని 2009లో నిర్మించిన ఇందిరా గృహకాల్ప పథకం కింద నిర్మించిన కాలనీల్లో నీటి లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, స్లాబ్ పగుళ్లు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఏ విభాగం పెట్టించుకోవటం లేదు అని ఆయన అన్నారు .ఈ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు తక్షణ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాలనీ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి స్థలం కేటాయించాలని కోరారు. పటేల్ కుంట అలాగే



రామంతాపూర్ చిన్న చెరువులను అభివృద్ధి చేయాలని ఆయన కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాల ను సీజ్ చేసిన అధికారులు....

### ఫిర్యాదులకు స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు....








మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ లో బుధవారం రోజు 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఐదు ఫ్లోర్ బిల్డింగ్ లు కడుతున్న వారిపై ప్రజావాణిలో 16 ఫిర్యాదులు ఇవ్వగా అందులో 3 బిల్డింగులు జి హెచ్ ఎం సి అధికారులు సీజ్ చేయడాన్ని అభినందిస్తున్నాం ఇంకా 13 బిల్డింగులు కన్స్ట్రక్షన్ లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై ట్రిబ్యునల్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని 2016 లో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా కోరుతూ ఈ సందర్భంగా తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తెలియజేశారు.


# అడ్డదిడ్డంగా పార్కింగ్...వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు...

### పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు.....

### ఒక్కోబండికి రోజుకు అద్దె...

మాదాపూర్ వార్త మిర్రర్ : ఫుట్పాత్పై తోపుడు బండ్లు మోటారు వాహనాలపై బార్యానీలు, అల్పాహారం అమ్మేవారి వలన మాదాపూర్ ఐటీసీ కోహినూర్ వద్ద తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతొంది. సుమారు 100 వాహనాలద్వారా తినుబండారులు అమ్మకాలు ఆసిస్తున్నారు. వారి వ్యాపారానికి ఒక సమయం అంటూ ఏమీ లేదు. అర్ధరాత్రి ఫుట్పాత్ వ్యాపారులవద్ద బిర్యానీలు తినడానికి వచ్చిన వారు అక్కడే మధ్యంతాగి ఇతరుల పై మర్షణలకు దిగుతున్నారు.ఎన్నో ఏళ్లుగా రామదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో తోపుడు బండ్లతో ఫుడ్ వ్యాపారం జోరుగా సాగుతుంది. అయితే ఇక్కడ వ్యాపారాలు చేసేవారంతా స్థానికులు కాదు. బంజారాహిల్స్, ఆసిఫ్ నగర్, మాదాపూర్, అమర్పేట్ ప్రాంతాలను నుంచి ఇక్కడు వచ్చి బండ్లను వ్యాపారులకు రోజుకు కొంత డబ్బు చొప్పున అద్దెకు ఇస్తుంటారు. దానికి అదనంగా బండికి అడ్వాన్స్ తీసుకుంటారు. వేరువారు అక్కడ వ్యాపారం చేయాలంటే వారి అనుమతి తప్పని సరిగా ఉండాలి. లేకుంటే దాడులు చేస్తారని అక్కడ కొంత మంది వ్యక్తులు చెబుతున్నారు.





### పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు.........

రాత్రివేళ ఫుడ్ కోసం తోపుడు బండ్ల వద్దకు వచ్చేవారితో అప్రాంతమంతా కారులు, ద్వితీయ చక్రాల వాహనాలతో కిక్కిరి పోతున్నాయి. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. పోలీసులకు మామూళ్లు ముట్టబట్టే ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నా ..పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అర్ధరాత్రి వరకు వుడ్ అమ్మకాలు సాగిస్తూ ఘర్షణలకు కారణమౌతున్న తోపుడు బండ్లను అక్కడ నుంచి తొలగించాలని పలువురు అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

# భక్త రామదాసు జీవిత చరిత్ర పై వార్తమిర్రర్ కథనం

**-- భక్త రామదాసు అనే పేరు వినగానే మనకు గుర్తుకొచ్చేది భద్రాచల రామయ్య సన్నిధి**

**-- భక్త రామదాసు అసలు పేరు కంచర్ల గోపన్న**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 25 :


భక్త రామదాసు అనగానే మనకు వినిపించేది భద్రాచల రామాలయం, రామభక్తుడిగా ప్రసిద్ధి చెందినటువంటి భక్త రామదాసు రామాలయ నిర్మాణం కోసం తాను పడ్డ శ్రమ అంత ఇంత కాదు 17 శతాబ్దంలో రామాలయం నిర్మాణం కోసం తాను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి భద్రాచల తాసిల్దార్, ప్రాంతంలో తాను రామాలయ నిర్మాణం కోసం పన్నుల రూపంలో వచ్చిన డబ్బులను రామాలయ నిర్మాణం కోసం రాముడు పై భక్త రామదాసు కున్న భక్తి భావన ప్రతిబింబించే విధంగా నిర్మాణం చేయడంలో తన కృషి అంతా కాదు దాని కోసం చివరికి 12 ఏళ్ల పాటు జైలు పాలు కూడా అయినా భక్తి అంటే ఏ విధంగా ఉంటుంది అంటానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వ్యక్తి భక్త రామదాసు. చివరికి రామలక్ష్మణులు భక్త రామదాసు యొక్క భక్తికి పరవశితులై తానిష మహారాజ్ కి కట్టాల్సినటువంటి కప్ప అనే వాళ్ళు చెల్లించి కంచర్ల గోపన్నను విడుదల చేపిచ్చారు అంట అని చరిత్ర చెబుతుంది

### భక్త రామదాసు జన్మ స్థలం:-

తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలో కంచర్ల లింగమూర్తి కామాంబ దంపతులకు కంచర్ల గోపన్న జన్మించడం జరిగింది.వృత్తి :-భక్త రామదాసు వృత్తిరీత్యా తాసిల్దార్ గా పనిచేసేవాడు కుతిబ్ షాహీ పాలకుడు అయినటువంటి తనీషా సంస్థానంలో పాల్వంచ తహసీల్దార్ గా పని చేసేవాడు ఆ ప్రాంతంలో పాలనదక్షిత కోసం కుతుబ్షాహీ సంస్థానానికి కప్పాలు వసూలు చేసి నైజాం ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించటానికి ఈ ప్రాంతంలో తహసిల్దార్ గా పనిచేసిన వ్యక్తి కంచర్ల గోపన్న.

### రామకార్యం :-

రామకార్యం కోసం తన జీవితాన్నే పణంగా పెట్టిన గొప్ప భక్తుడు కంచర్ల గోపన్న తాను పనిచేస్తున్న తైసిల్ ప్రాంతంలో ప్రజల దగ్గర నుంచి వసూలు చేసిన పన్నులను రామ మందిరం నిర్మాణానికి కానీ రాము లక్ష్మణ జానకి లకు బంగారు ఆభరణాలు చేపించడానికి కానీ ఉపయోగించి దాని ద్వారా తహనీషా మహరాజ్ చేత శిక్షింపబడి 12 ఏళ్ల పాటు గోల్కొండ కోటలో కట్టిన కారగారి శిక్ష అనుభవించిన గొప్ప భక్తుడు భక్త రామదాసు ( కంచర్ల గోపన్న). గోప్పన కష్టం



అంతా ఇంతా కాదు ఆలయ నిర్మాణానికి తాను చేసిన కృషికి నేడు మనం పూజలు చేస్తున్నటువంటి దక్షిణ అయోధ్యగా పేరుందిన భద్రాచల రామాలయం గోపన్న కృషి గోపన్న భక్తి కీ నిదర్శనం.

### భక్త రామదాసు రామ కీర్తనలు :-

గోపన్న భక్త రామదాసుగా పేరు రావడానికి కారణం రాముడిపై తనకున్న భక్తిని సంకీర్తనల పేరుమీద కీర్తనలు చేయడమే కాకుండా జైలు జీవితం అనుభవించేటప్పుడు కూడా దాశరధి కరుణ ప్రయోనిది అను కీర్తనలతో కఠిన కారాగార శిక్ష అనుభవించేటప్పుడు కూడా రామనామ కీర్తనలు చేయడం, రాందాస్ శతకాలు ఇప్పటికీ కూడా మన మనసులో నిలుస్తున్నాయంటే రాముని పై భక్త రామదాసు కున్న భక్తి అంతా కాదు అంటానికి నిదర్శనమే ఈ కీర్తనలు కానీ శతకాలు కానీ.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నందమూరి రమేష్

కల్వకుర్తి మార్చి 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలట రేవల్లి గ్రామానికి చెందిన సర్వగల పాపయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కమలమ్మ,గోవిందయ్య కొడుకు నందమూరి రమేష్ పాపయ్య దహన సంస్కారాల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పాపయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## జేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### - సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్

కల్వకుర్తి మార్చి 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్, ఉపసర్పంచ్ వంకేశ్వరం మధు, పాల్గొని వారు మాట్లాడుతూ.. గ్రామంలో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజలకు సౌకర్యాలు పెరుగుతాయని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి పనులు మరింతగా చేపడతామని తెలిపారు.గ్రామ అభివృద్ధి దిశగా ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగమ్మ, ఇతర గ్రామస్తులు కీలవత్ శ్రీను, రవి కిషన్, అల్లాజీ వెంకటయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



## గిరిధర్ రెడ్డికి అశ్రునివాళులు

కల్వకుర్తి మార్చి 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఇటీవల మరణించిన విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తలసాని గిరిధర్ రెడ్డికి గచ్చిబావి అభివృద్ధి కమిటీ సభ్యులు అశ్రునివాళు లు అర్పించారు. గచ్చిబావి పునర్వైభవాన్ని తీసుకురావడానికి ఆయన తనవంతుగా విశేష కృషి చేశారు.ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి దశదిన కర్మను పురస్కరించుకుని, గచ్చిబావి వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కమిటీ సభ్యులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గచ్చిబావి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## రామప్రభు ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం...

మియాపూర్ వార్త మిర్రర్ :

మియాపూర్ 240 డివిజన్లో స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు మియాపూర్ ప్రజల ఆరోగ్యరీత్యా ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ను బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సాయం త్వరితగతిన అందాలనే ఉద్దేశంతో ఈ అంబులెన్స్ను అందుబాటులోకి తెచ్చారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ఏర్పాట్లు చేసిన రామప్రభును ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శేర్లింగంపల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి అట్టేపల్లి పురుషోత్తం శర్మ సమ్మెట ప్రసాద్ డాక్టర్ రవికుమార్ చౌదరి నరసింహారెడ్డి రాజేంద్ర ప్రసాద్ స్వామి ఆంజనేయులు ప్రసాద్ నాయుడు ఏ ఆర్ పి టీం సభ్యులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు



## సిసి రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య

సంస్థాన్ నారాయణపూరశీ మార్చు 25( వార్త మిర్రర్): నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఈరోజు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఉపాధి హామీ విధులలో నుండి కొత్తగూడెం గ్రామం లో ఇరవై లక్షల రూపాయలతో జెడ్పీ రోడ్ నుండి బాలగోని భూపాల్ ఇంటి ముందు వరకు సీసీ రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ మరియు వార్డు సభ్యులు గుర్రం రమేష్ బాలగోనీ మల్లేష్ నీళ్ల అరుణ రొమ్ముల సత్యం గణం శివశంకర్ రాచకొండ మనమ్మ సుర్కంటి జనార్దన్ రెడ్డి లు మరియు గ్రామ పెద్దలు సిరిపంగి బుచ్చయ్య బాలగోని భూపాల్ బాలగోని మల్లేష్ రాచకొండ జంగయ్య కోడూరు నరసింహ కొండూరు బిక్షం రాచకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా సంగిపెట్ నరేష్ కుమార్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 25 : తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సంగిపేట నరేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ రాక ముందు అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టి యు ఎఫ్ )రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా సంగిపెట్ నరేష్ కుమార్ ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనిగే విష్ణువర్ధన్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సంగిపేట నరేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారంగా ఉద్యమకారులకు 250 గజాలు 25 వేల పెన్షన్ గుర్తింపు కార్డులు మరియు ఇతరత్రా బీమా సదుపాయాలు కల్పించాలని కోరారు మరియు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరియు ఉద్యమకారుల సంక్షేమానికి ముందుండి పని చేస్తానని తెలిపారు. ఈ యొక్క నియామక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్, జనగే విష్ణువర్ధన్, కొంతం యాదిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, ఉపేంద్ర యాదవ్, ఆడాల యాదయ్య, నరేందర్ గౌడ్, రెడ్డి మాల కృష్ణ, ఇందిరా, ప్రమీల, గోగి కార్ కిషన్ లాల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

## భూమి వివాదం.... .. వృద్ధుడిపై దాడి, న్యాయం కోసం పోలీస్ కమిషనర్‌కు వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25:

భూమి వివాదంలో దాడికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నానంటూ ఓ వృద్ధుడు పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించాడు. డి డి కాలనీకి చెందిన పుదుచ్చేరి ఆనంద్ మొదిలియార్ (74) తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం, తార్నాక ప్రాంతంలోని సర్వే నెంబర్లు 202 (ఓల్డ్), 207 (న్యూ)లో ఉన్న 4922 చదరపు గజాల భూమిని 2009లో కొనుగోలు చేశామని పేర్కొన్నారు. అనంతరం నిర్మాణానికి ఎన్‌ఓసీ కోసం దరఖాస్తు చేయగా సంబంధిత అధికారులు కొంత భూమిని తీసుకొని మిగిలిన 1200 చదరపు గజాలకు ఎన్‌ఓసీ మంజూరు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, మేకల సుధాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి అనే వ్యక్తులు తప్పుడు సర్వే నెంబర్లను చూపిస్తూ తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 2011 అక్టోబర్‌లో భూమి పూజకు వెళ్లిన సమయంలో తనపై, తన కుమారుడిపై దాడి జరిపి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ఆ ఘటనలో తన కుమారుడికి తలకు తీవ్రమైన గాయం కావడంతో ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదని, మాట్లాడడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని వాపోయారు. అంతేకాకుండా నిందితులపై పలు కేసులు ఉన్నప్పటికీ శిక్షలు పడకుండా తప్పించుకుంటు న్నారని, ప్రస్తుతం కూడా కోర్టు వద్ద బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.తన వృద్ధాప్యంలో కుమారుడిని చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తమ కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్‌ను వేడుకున్నారు.ఈ విషయంపై పోలీసులు విచారణ చేపట్టాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కూడా కోరుతున్నారు.



## అక్రమ అరెస్టులకు భయపడం.... మా గిరిజన హక్కులను సాధించుకునే వరకు పోరాడుతాం.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో గిరిజనులను తీవ్ర అన్యాయానికి నిరసనగా,కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేని పోస్టులో ఎస్ టి డిక్లరేషన్ను అమలు చేయాలని,సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహం మరియు మందిరము రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించి నిర్మించలని, లంబాడిలకు క్యాబినెట్లో స్టానం కల్పించలనీ తాండలను రెవెన్యు గ్రామ పంచాయతీలుగా ప్రకటించలాని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పెరు పైనా, హైదరాబాద్ లోని యూనివర్సిటీగా నిర్మించాలనీ,సేవాలాల్ జయంతినీ ప్రభుత్వ సెలవు రోజుగా ప్రకాటించలాని,. అసెంబ్లీ ముట్టడి బయల్తుండగా అక్రమాంగ ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులూ కృష్ణ నాయక్ (తిమ్మాపూర్ సర్పంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ ఉపాఅధ్యక్షులు భాస్కర్ నాయక్ యువజన విభాగం అధ్యక్షులు పరమేశ్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి స్వామి (వార్డు సభ్యులు) నాయక్లను ముశీధస్థుగా అరెస్టు చెసి,. బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ కు తరిలించారు, ఈ క్రమశీలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ నరేష్ నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు సేవాలాల్ విగ్రహం హైదరాబాదులో నిర్మించే వరకు మా పోరాటం ఆగదు, సేవాలాల్ మహారాజ్ జయంతినీ ప్రభుత్వ సెలవు రోజుగా ప్రకాటించలాని డిమాండ్ చెసారు



## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25 : బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన తాడూరి శ్రీనివాస్‌కు బీజేపీ సీనియర్ నాయకులు, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా తార్నాక లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లెల నర్సింగరావు మాట్లాడుతూ రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరవేయడానికి పార్టీ అన్ని రకాల వ్యూహాలను సిద్ధం చేసుకుందని తెలిపారు. నగర ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రజలు పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు, మాజీ ఉప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గొరిగె కృష్ణ, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ, రావుల బాలకృష్ణ, మహంకాళి లక్ష్మణ్, ముత్తినేని జగదీష్, బండారు వెంకట్రావు, దేవసాని బాలచందర్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలకు చల్లని మజ్జిగ పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 25

ఎండల తీవ్రత దృష్ట్యా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామ శివారులోని నల్లగుట్ట వద్ద ఫారం పండ్ పనిచేస్తున్న ఉపాధిహామీ పథకం కూలీలకు రాయికల్ శ్రీ యశోద హాస్పిటల్ వారి అధ్వర్యంలో సుమారు 150 మందికి బుధవారం చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ యశోద మేనేజింగ్ డైరెక్టర్ ఆదిముల్క ప్రభాకర్ మాట్లాడుతూ.... అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తమవంతుగా చల్లని మజ్జిగను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న తరుణంలో కూలీలు ఎక్కువగా నీరు త్రాగాలని సూచించారు.తమ హాస్పిటల్ లో రూ. 200 లకే ఒక కుటుంబానికి సంవత్సర కాలానికి హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, హెల్త్ కార్డు తీసుకున్న కుటుంబ సభ్యులకు సంవత్సరం పాటు ఓపి ఉచితంగా చూడడంతో పాటు హాస్పిటల్ ఖర్చులు, టెస్టులు,మందుల కొనుగోలుపై రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కూలీలు, గ్రామస్తులు, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ఎండ వేడిమిని తట్టుకొని కనీస అవసరం కోసం పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సహృదయంతో ముందుకు వచ్చి చల్లని మజ్జిగను పంపిణీ



చేసిన శ్రీ యశోద హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉదయం 7 గంటల వరకు కూలీలు పని ప్రదేశానికి చేరుకొని ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసి కనీస వేతనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ యశోద హాస్పిటల్ సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాస్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాయకులు మాద రాజేశం, లక్ష్మీనారాయణ, అనుపాల్, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్, కూలీలు పాల్గొన్నారు.

# విజ్ డమ్ హై స్కూల్ లో ప్రయోగాత్మకంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 25:జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని స్థానిక విజ్ డమ్ హై స్కూల్ లో బుధవారం రోజు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ను ప్రయోగాత్మకంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లీష్,సబ్జెక్ట్ లకు సంబంధించిన వివిధ రకాల ప్రయోగాలు, కళాకృతులు తయారు చేసి ప్రదర్శించారు. 2025-26 విద్యా సంవత్సరం లో వారు నేర్చుకున్న విషయ పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. కార్యక్రమానికి వందల సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను చూసి అబ్బుర పోయారు. విద్యార్థులు బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష అందరిని ఆకట్టుకుంది. తల్లిదండ్రులు వారి పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను చూసి ఆనందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లలకు కేవలం పుస్తకాలలో ఉన్న చదువే కాకుండా , వారు సంవత్సర కాలంలో నేర్చుకున్న పరిజ్ఞానాన్ని, ప్రయోగాత్మకంగా, అర్థవంతంగా ప్రదర్శించడం లోనే వారి యొక్క విషయ నైపుణ్యత స్పష్టమవుతుందని సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం, మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, రాయికల్ మండల చరిత్ర లో మొట్టమొదటి సారిగా లీడ్ పినాకిల్ ప్లస్ ద్వారా ప్రతి క్లాసులో టీవీ ప్రతి టీచర్ కు ట్యాబ్ ద్వారా డిజిటల్ విద్యాబోధన అందిస్తూ రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ అని, మారుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడే విధంగా తయారు చేస్తున్నామని, చిన్నతనం నుండే డిజిటల్ సాంకేతికత




ను బోధిస్తూ వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ అకాడమిక్ అడ్వైజర్లు సుష్మేంద్ర, ఐశ్వర్య, లీడ్ ఐఐటి ఫౌండేషన్ సౌత్ అకాడమిక్ ఎక్సలెన్స్ మేనేజర్ రిజ్వాన్ మాట్లాడుతూ లీడ్ పినాకిల్, ఐఐటీ యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# న్యాయవాదుల బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శిగా న్యాయవాది నర్రి స్వామి ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిమునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న చౌటుప్పల్ కోర్ట్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలలో నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి న్యాయవాదుల బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఏర్పడి అప్పటినుండి మూడుసార్లు ఎగ్జిక్యూటివ్ కమిటీ లో గెలుపొందడం చాలా సంతోషకరం అన్నారు నారాయణపురం మండలం నుంచి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఇప్పటికి మూడుసార్లు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక న్యాయవాదిగా గుర్తింపు పొందడం చాలా గర్వంగా ఉంది అన్నారు. న్యాయవాదులకు నిరంతర అందుబాటులో ఉండి కోర్టు సజావుగా సాగడానికి తమ వంతు పాత్ర పోషిస్తానని




గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ సందర్భంగా న్యాయవాది నర్రి స్వామికి మండల వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా శ్రేయోభిలాషులు అనేకమంది న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు

# దళిత సంఘాల ఐక్యతతో రాజ్యాంగ పరిరక్షణకు పిలుపు

## హైదరాబాద్‌లో దళిత జన సమితి విస్తృత సమావేశం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25: నగరంలోని దళిత జన సమితి రాష్ట్ర కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు, కుల సంఘాలు ఏకమై ప్రస్తుత సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరాన్ని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో దళిత, కుల సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని అడ్డుకోవడం కోసం సమిష్టి పోరాటం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎరుపుల శ్రీహరి మాట్లాడుతూ, దేశంలో ఏర్పడుతున్న పరిస్థితులు దళిత సమాజానికి సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. అందుకే అన్ని దళిత, కుల సంఘాలు ఏకమై రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎరుపుల శ్రీహరిని రాష్ట్ర





కార్యాలయంలో శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిజెకెవి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్, విద్యార్థి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బి. రాకేష్, బీసీ సంఘాల నాయకులు కూనూరు కుమార్ గౌడ్, నాచారం డివిజన్ ఇన్‌చార్జి సిహెచ్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25 :

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.తార్నాకలోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్, ఎంఎజెఎఫ్ రాష్ట్ర నాయకుడు మనోహర్, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ, జర్నలిస్ట్ సంఘ నాయకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌కు అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. అలాగే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో షెడ్యూల్ కులాలు, అనగారిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు.ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదలలో కమిషనర్ సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు.



# సీడీఎస్ అభివృద్ధికి విరాళం అందించిన గిరిజన ఉద్యోగుల సంఘం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25:

సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ (సీడీఎస్) అభివృద్ధి కోసం అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు పి.వి. రమణ రూ.25,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సీడీఎస్ స్థాపకుడు మల్లేపల్లి లక్ష్మయ్యను మర్యాదపూర్వకంగా కలిసి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.వి. రమణ మాట్లాడుతూ, సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ అనేది షెడ్యూల్డ్ ట్రైబ్స్, షెడ్యూల్డ్ కాస్ట్స్ మరియు ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖ సంస్థ అని కొనియాడారు. జూబ్లీహిల్స్‌లోని బుద్ధ భవన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక పరిశోధనలు చేపడుతోందని తెలిపారు.అలాగే, ప్రభుత్వానికి సమగ్ర అభివృద్ధి కోసం విలువైన సూచనలు అందిస్తూ సామాజిక మార్పులో సీడీఎస్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. సంస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందజేసినట్లు వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న సంఘాలు, నాయకులు, ప్రజలందరూ ముందుకు వచ్చి సీడీఎస్ మరియు



బుద్ధ భవన్ అభివృద్ధికి విరివిగా విరాళాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘానికి చెందిన పాల్గొన్నారు.